www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 13 సెప్టెంబర్ 2025

5

అన్నమయ్య





మదనపల్లె : సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు



కుక్కలు బాభౌయ్..

జిల్లాలో వీధి కుక్కల స్వైర విహారం ఎక్కువైంది. వీధుల్లో గుంపులుగా ఉంటున్న కుక్కలను చూసి జనం భయపడుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఏదోఒక చోట రోజూ ఎవరో ఒకరు కుక్క కాటు బారిన పడుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలను బయటకు పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు. కుక్కల బెడద నివారించేందుకు అధికార యంత్రాంగం నిర్మాణాత్మక చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది.

- **గుంపులుగా తిరుగుతున్న శునకాలు**
- **భయాందోళనలో ప్రజలు**
- **ద్విచక్ర వాహనదారుల్లోనూ భయం**
- **మూడు నెలల్లో 2,929 మందికి కుక్కకాటు**
- **మదనపల్లెలోనే అత్యధిక బాధితులు**
- **నియంత్రణ చర్యల్లో యంత్రాంగం విఫలం**

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. కుక్కలు ఎవరిని పడితే వారిని చిన్న, పెద్ద, ముసలి, ముతక అని తేడా లేకుండా దాడి చేసి గాయపరచడంతో ఆసుపత్రికి పరుగులు తీయాల్సిన పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. ముఖ్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లలు ఆడుకుంటూ ఉంటారు. అలాంటి వారిపై కుక్కలు ఒకసారిగా దాడి చేసి ముఖం, కాళ్లు, చేతులు, పొట్ట భాగాలపై కరవడం ఘాట్లు పడేలా రాక్కడం రక్తస్రావ గాయాలు పాలు అవుతున్నారు. పిల్లలు ఏడుస్తూ తల్లిదండ్రులకు చెప్పడంతో వారు కుక్కలను వెంటపడి కొట్టే పరిస్థితి వచ్చినప్పటికీ అవి దొరక్కుండా పరుగులు తీస్తూ ఉన్నాయి. పిల్లలు తల్లిదండ్రులు హుటాహుట్టిన బిడ్డలను తీసుకొని ఆస్పత్రికి వెళ్లి కుక్క కాటుకు టీకాలు, గాయాలకు మందులు వేయించుకుని తీసుకొచ్చి బిడ్డలను జాగ్రత్తగా మరో మారు కుక్కల దాడి పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే పలు వీధుల్లో కుక్కలు గుంపులుగా వాహనాలపై వెళ్లే వారిపై అరుస్తూ, దాడులు చేస్తూ పరుగులు తీస్తున్నాయి. ఈ తొందరలో వాహన దారులు వేగంగా వెళ్లి ఎదురుగా వస్తున్న పలు వాహనాలను ఢీకొనడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. కుక్కలు ఎక్కడపడితే అక్కడ వీధుల్లో భారీ సంఖ్యలో గుంపులుగా చేరి వచ్చిపోయే వారిపై అరుస్తూ కరవడం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో రాజంపేట నియోజకవర్గం చిన్న పిల్లల పైన అనేకసార్లు దాడులు చేశాయి.



2,929 మందికి గాయాలు

జిల్లా వ్యాప్తంగా జూన్ నుండి ఆగస్టు వరకు 2,929 మంది కుక్క కాటుకు గురయ్యారు. 18,41 పురుషులు కాగా 1,088 మంది మహిళలు గాయపడిన వారిలో ఉన్నారు. మదనపల్లిలో 806, రాయచోటిలో 295, చిట్వేలిలో 272 మంది కుక్కకాటు గురయ్యారు. బి.కొత్తకోటలో 31, చిన్నమండెంలో 45, గాలివీడులో 68, గుర్రం కొండలో 11, కలికిరిలో 52, కె.వి పల్లెలో 58, రైల్వేకోడూరులో 217, కురబలకోటలో 51, లక్కిరెడ్డిపల్లిలో 21, ములకలచెరువులో 14, నందలూరులో 58, నిమ్మనపల్లిలో10, ఓబులవారిపల్లిలో 43, పెద్దతిప్ప సముద్రంలో 18, పెద్దమండెంలో 67, పెనుగులురులో 42, పీలేరులో 114, పుల్లంపేటలో 54, రాజంపేటలో 14, రామాపురంలో 14, రామసముద్రంలో 106, సంబేపల్లిలో 34, సుండుపల్లెలో 21, తంబళ్లపల్లెలో 16, వాల్మీకి పురంలో 162, వీరబల్లిలో 27 మంది కుక్కకాటుకు గురయ్యారు. గ్రామీణ ప్రాంతాలలో గొర్రెలు, మేకలపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేస్తు న్నాయి. ఇక చీకటి పడితే పట్టణంలోని వీధిల్లో నడుచుకుంటూ, వాహన దారులు బైకుల్లో వెళ్లాలంటే ఎక్కడ కుక్కలు ఉన్నాయో తెలియని పరిస్థితి. వీధి లైట్లు లేని ప్రాంతాల్లో కుక్కలు అధికంగా ఉంటూ పలువురిని గాయాపాల్జేస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ జిల్లాలో కుక్కలను అదుపు చేయడంలో సంబంధంత అధికారులు శ్రద్ధ చూపకపోవడం పట్ల పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి. కుక్కలు లేకుండా వాటిని పట్టుకు వెళ్లి దూర ప్రాంతాలకు తరలించి వదిలి వేయాలని లేకుంటే ప్రాణాలు, చేతుల్లో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ పిల్లలు చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్థానికుల, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కుక్కలు లేకుండా వాటిని పట్టుకు వెళ్లి దూర ప్రాంతాలకు తరలించి వదిలివేయాలని లేకుంటే ప్రాణాలు, చేతుల్లో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ పిల్లలు చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్థానికుల, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలను బయటకు పంపాలంటే భయమేస్తోంది



పట్టణంలో వీధులలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. చిన్న పిల్లలను స్కూల్‌కు, ట్యూషన్‌నకు ఒంటరిగా పంపించలేకున్నాం. స్కూల్‌కు వెళ్లే చిన్నపిల్లలు ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం రాత్రి 7.30 గంటల వరకు పాఠశాలకు ఇంటికి తిరగాల్సి వస్తుంది. ఒంటరిగా పిల్లలు బయటికి వెళితే కుక్కలు పిల్లలను వెంటాడుతున్నాయి. పిల్లలను బయటకు పంపించాలంటే భయమేస్తుంది.

- రామకృష్ణ, స్థానికుడు, రాయచోటి.

రాత్రుళ్లు వెళ్లలేకున్నాం



పట్టణంలో రాత్రి వేళల్లో నడుచుకుంటూ, ద్విచక్ర వాహనంలో వెళ్లాలంటే కుక్కలతో భయమేస్తోంది. అసలు ఒంటరిగా వెళ్లాలే కున్నాం. మున్సిపల్ అధికారులు కొన్ని వీధులు మాత్ర మే కుక్కలకు వ్యాక్సిన్ వేశారు. పట్టణంలో అన్ని వీధిలో తిరిగి కుక్కలకు టీకాలు వేసి,వాటిని దూర ప్రాంతాల లో వదిలేసి కుక్కల బెడద లేకుండా చూడాలి.

- రమేష్ బాబు, స్థానికుడు, వీరబల్లి.

టీకాలు అందుబాటులో ఉన్నాయి



జిల్లా వ్యాప్తంగా ప్రతి పిహెచ్‌సి సెంటర్లో టీకాలు అందుబాటులో ఉన్నాయి. ఎవ్వరైనా కుక్క కాటుకు గురై, గాయాలైతే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్యులు సూచనల మేరకు టీకాలు వేయించుకోవాలి. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- లక్ష్మీ నరసయ్య, డిఎంహెచ్ఓ, రాయచోటి.

ఏచూరి చూపిన బాటలో పయనిద్దాం

- ప్రథమ వర్ధంతిలో సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సీతారాం ఏచూరి చూపిన బాటలో పయనిద్దామని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఏచూరి ప్రథమ వర్ధంతిని స్థానిక నీరుగట్టువారిపల్లిలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సిపిఎం జాతీయ కార్యదర్శిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా పని చేసిన సీతారాం ఏచూరి కార్మికవర్గ శ్రేయస్సు కోసం, ఎన్నో విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన ఆయన జీవితం పలువురికి ఆదర్శమన్నారు. ఆయన చూపిన బాటలో పయనించి కార్మిక వర్గ సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఐటియుసి డివిజన్ కన్వీనర్ కృష్ణమూర్తి, సిపిఎం నాయకులు హరినాథ్ శర్మ, నరసింహ, ప్రభాకర్ రెడ్డి, నాగరాకు, రామకృష్ణ, సమీర్, జయబాబు పాల్గొన్నారు.

రాయచోటి అర్బన్ : సీతారాం ఏచూరి మృతి దేశంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏచూరి మొదటి వర్ధంతిని పురస్కరించుకుని నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం నేతగా పేదల పక్షాన సీతారాం ఏచూరి రాజీలేని పోరాటం చేశారన్నారు. అమెరికా విదేశాంగ విధానాన్ని ఏచూరి తీవ్రంగా వ్యతిరేకిస్తారన్నారు. నేటి యువత ఏచూరి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జిల్లాలో సిపిఎం పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, కవిత, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు బివి రమణ, చెన్నయ్య, సంఘం నేతలు శంకరయ్య, దేవా, సాయి, రామకృష్ణ, సాయి, సిఐటియు నాయకులు రహంతుల్లా పాల్గొన్నారు.



ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు సత్వరమే చెల్లించాలంటూ కురవంక పంచాయతీ కార్మికులు శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వారి నిరసనకు బహుజన యువసేన నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి మంజుల కార్మికులకు జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని, వారితో అమర్యాదగా ప్రవరిస్తున్నారని ఆరోపించారు. గత రెండు నెలలుగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యపై ఆమెకు ఎన్నిసార్లు విన్నవించినా ఆమె పట్టించుకోవడం లేదన్నారు. నేను మీకు జీతాలు పెట్టనని, గతంలో ఉన్న సెక్రటరీని పిలిచి జీతాలు పెట్టించుకోండని, ఇష్టమైతే పని చేయండి లేకపోతే మానేయండని కార్మికులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. చేసేది లేక కార్మికులు బహుజన యువసేనను ఆశ్రయించారని, వారికి మద్దతుగా తాము నిరసన చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మంజుల పంచాయతీరాజ్ నిబంధనలు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. సొంత ప్రయోజనాల కోసం సొంత మండలంలో నియామకం పొంది, ప్రజలను కార్మికులను ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. ఉన్నత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సదరు పంచాయతీ అధికారిణిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాధికారులు సొంత ప్రయోజనాలకు కాకుండా, ప్రజాప్రయోజనాల కోసం పనిచేయాలని హితవు పలికారు. ఈ సమస్యపై వెంటనే స్పందించి కార్మికులకు జీతాలు చెల్లించాలని, స్థానికురాలైన మంజులని వెంటనే వేరే మండలానికి బదిలీ చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురువంక పంచాయతీ వార్డ్ మెంబర్ కృష్ణమూర్తి, వైస్ సర్పంచ్ నాగరాజు, కురవంక పంచాయతీ కార్మికులు హనుమంతు, కేశవ, సురేష్, బత్తాంజి, శంకర, రెడ్డెమ్మ, అలివేలు, బహుజన యువసేన నాయకులు హరి, శశికుమార్, వినయ్, జగదీష్, ఉమామహేశ్వర్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-పీలేరు

యూరియా సమతుల్య వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పీలేరు ఎడిఎ వైవి రమణ రావు తెలిపారు. శుక్రవారం పీలేరు మండలం, అగ్రహారం పంచాయితీ, కమ్మమిట్టపల్లిలో వరి పంట సాగు చేసే రైతులకు జరిగిన అవగాహన కార్యక్రమానికి ఎడిఎ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట పండించే రైతులు ఎకరాకు రెండు బస్తాలు వంతున మూడు విడతలుగా వేయాలని, వరి నాటే సమయంలో ఒక సంచి, 30 రోజుల సమయంలో అర బ్యాగు, 60 రోజులు అంటే పొట్టు దశలో అర బ్యాగు యూరియా వాడుకోవాలని ఆయన రైతులకు సూచిం చారు. ఒక బ్యాగు యూరియా బదులు 500 మిల్లీలు నానో యూరియా ఎకరాకు రెండవ, మూడవ దశలో పిచికారి చేసుకోవాలని వివరించారు. 80 శాతం నత్రజని ఆకు ద్వారా యూరియా అధికంగా వాడటం వలన చీడపీడలు పెరుగుతాయని, నీటి కాలుష్యం, సాగు ఖర్చు పెరుగుతుందని తెలిపారు. భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు కూడా ఎక్కువగా వేసుకోవాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి ఒ.రమాదేవి మాట్లాడుతూ మన గ్రోమోర్ లో, బోడుమల్లువారిపల్లి, తలుపుల ఎఫ్‌పిఒలు, కాకులారంపల్లి, పీలేరు ఆర్ఎస్‌కెలలో 70 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన పనిలేదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ పి.సుధారాణి మాట్లాడుతూ వరిలో అజోల్లా మొక్కను పెంచడం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించడం, పచ్చ రొట్టె ఎరువులు, దిబ్బ ఎరువు, నత్రజని మోతాదును పెంచవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒలు నజీర్, అల్తాఫ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది నీరజ, జహ్నవి, రైతులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఎ రమణరావు

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తాం

- ఎపి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేంద్రారెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేంద్రారెడ్డి అన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో కిసాన్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి, అన్నమయ్య జిల్లా డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నానని తెలిపారు. పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో సురేంద్రారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలను తీర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశాభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వంటి ప్రముఖులు ఎన్నో త్యాగాలు చేసారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితిల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకోవడానికి దివంగత నేత వైఎస్సార్ మనుమడు వైఎస్ రాజారెడ్డి రాజకీయ ఆరంగ్రేటం చేయవలసిన అవసరం ఉందని షర్మిలను కోరామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తిరిగి అక్కడున్న కాంగ్రెస్ నాయకులతో కలసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా పని చేస్తామని తెలిపారు. అనంతరం షర్మిలను శాలువ, పూల బొకేతో సత్కరించారు. ఈ పదవికి సహకరించిన అగ్ర నాయకులందరికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో రాయచోటికి చెందిన నాయకులు చెన్నకృష్ణ, భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.



నియామకం పత్రాన్ని అందుకుంటున్న సురేంద్రారెడ్డి



కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

కలెక్టర్ శ్రీధర్ సేవలు మరువలేనివి : టిడిపి

ప్రజాశక్తి-రాయచోటి

కలెక్టర్ చామకూరి శ్రీధర్ 15 నెలల కాలంలో అన్నమయ్య జిల్లా ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందించారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ శ్రీధర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ శ్రీధర్ విశిష్ట సేవలు అందించి మంచి కలెక్టర్‌గా ప్రజల్లో పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన బదిలీ కావడం అందరికీ చాలా బాధగా ఉందన్నారు. ఎంతో మంది పేద ప్రజల రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించారని, ప్రభుత్వం ఆదేశించిన ప్రతి కార్యక్రమం తప్పకుండా అమలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో అర్చన విద్యా సంస్థల కరస్పాండెంట్ మదన్ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి రెడ్డికుమార్, రామచంద్ర, తెలుగు యువత నాయకులు కిషోర్ చౌదరి, సబ్జాన్, రోఫా, ఇర్షాద్, సురేష్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లి నాయకులు మదన పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న జయరాం

ప్రజాశక్తి-మదనపల్లె

మిట్స్ డీమ్డ్ టు బి యూ నివర్సిటీలో 'మీరు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్నారా?' అనే అంశంపై ఎంబిఎ ఫ్రెషర్స్ కోసం అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించినట్లు వైస్ ఛాన్సలర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజినెస్ స్టాండర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.జయరామ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి డైనమిక్, పోటీ వాతావరణంలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉండటం అత్యవసరని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులు జ్ఞానం, అనుకూలత, దూరదృష్టి కలయికతో అభివృద్ధి చెందాలని సూచించారు. కృత్రిమ మేధస్సు, డేటా ఆధారిత నిర్ణయాలు, స్థిరత్వ పద్ధతులు, డిజిటల్ పరివర్తన వంటి అంశాలలో నైపుణ్యం సాధించుకోవాలని, సంక్లిష్ట పరిస్థితుల్లో వినూత్న పరిష్కారాలు అందించే సామర్థ్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సిద్ధంగా ఉండటానికి ఇంటర్న్‌షిప్‌లు, లైవ్ ప్రాజెక్టులు, సర్టిఫికేషన్‌లు, నెట్‌వర్కింగ్, నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ భాను శ్రీ రెడ్డి, డాక్టర్ గీత దేవి, కో-ఆర్డినేటర్ జ్ఞాన ప్రసూన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

ప్రజాశక్తి-రాయచోటి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో శనివారం ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నానని ఉమ్మడి కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 23 బెంచ్‌లు ఏర్పాటు చేయడం జరిగినదిన్నారు. కడపలో 4, ప్రొద్దుటూరులో 3, రాజంపేటలో 3, రాయచోటిలో 3, బద్వేల్‌లో 2, సిద్ధవటం, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, నందలూరు, రైల్వేకోడూరులో ఒక్కొక్క బెంచ్‌ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను రాజీ చేసుకుని సత్వర న్యాయం పొందవచ్చును అని తెలిపారు. న్యాయవాదులు, రెవెన్యూ అధికారులు, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, చిట్ ఫండ్ కంపెనీ ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయవలసిందిగా తెలిపారు. మరింత సమాచారం కొరకు 08562-258622, 2446223 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

యువత సేవాస్ఫూర్తిని అలవర్చుకోవాలి : సినీ నటుడు అలీ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

యువత సేవా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ప్రముఖ సినీ హాస్య నటుడు ఆలీ అన్నారు. పీలేరు నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకులు శుక్రవారం హైదరాబాదులో హాస్యనటుడు ఆలీని వారి స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా నటుడు ఆలీ మైనారిటీ నాయకులతో మాట్లాడుతూ ఆధునిక సమాజంలో సేవా కార్యక్రమాల ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని పెంపొందించాలని తెలిపారు. సేవా కార్యక్రమాలు సమాజంలోని అనేక సమస్యలను పరిష్కరిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అనాథలు, దివ్యాంగులు, వితంతువుల సంక్షేమానికి సేవా కార్యక్రమాల ద్వారా ఆపన్న హస్తం అందించాలని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలతో గ్రామాల్లో సద్భావన, ఐక్యత, ప్రశాంతత అలవడుతాయన్నారు. నటుడు ఆలీని కలిసిన వారిలో పీలేరు సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, కేంద్ర ఉక్కు కార్పొరేషన్ మాజీ సభ్యుడు కల్లూరు అలీ, నాయకులు ఆబీద్, రియాజ్, కాలేషా పాల్గొన్నారు.



ప్రముఖ నటుడు ఆలీతో మైనార్టీ నాయకులు


విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-కలికిరి

మండల పరిధిలోని జడ్‌పి ఉన్నత పాఠశాల(తెలుగు) మహల్ లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో మండలస్థాయి క్రీడాపోటీలలో ఇందిరమ్మ కాలనీ జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రమేష్‌రెడ్డి తెలి పారు. వివిధ విభాగాలలో ప్రదర్శించిన అద్భుత ప్రతిభతో పోటీలలో విశేషంగా రాణించి, తమ పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. కబడ్డీ, ఖోఖో క్రీడలలో జూనియర్స్, సీని యర్స్ విభాగాలు రెండింటిలోనూ పాఠశాల బాలుర జట్టు విజేతలుగా నిలవడం ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచిందన్నారు. వాలీబాల్ విభాగంలోనూ ప్రతిభ కనబరచిన జూనియర్స్ విభాగంలో నలు గురు బాలురు, సీనియర్స్ విభాగంలోనూ నలుగురు బాలురు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన ఆటగాళ్ళు త్వరలో జరగనున్న మదనపల్లె డివిజన్ స్థాయి పోటీలలో తమ ప్రతి భను మరల నిరూపించుకోబోతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఇన్‌చార్జ్ పీడీ టి.రెడ్డిమోహన్‌రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందిం చారు. ఈ విజయం మా పాఠశాల క్రీడా కారుల కృషి, శిక్షకుల సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితమే నని రాబోయే డివిజన్ స్థాయి పోటీలలో కూడా మా విద్యార్థులు మరింత రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

సుదర్శన శర్మకు డాక్టరేట్

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు బి.సుద ర్శనశర్మకు డాక్టరేట్‌ను అక్టోబర్ 5న తెలంగాణలోని రవీంద్రభారతిలో అందు కోనున్నారు.అంతర్జాతీయ సంస్థ అయిన పద్మభూషణ్ గుర్రం జాషువా సమరక కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ డాక్టరేట్ ప్రదానం చేయనున్నారని శుక్రవారం శర్మ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను డాక్టరేట్ కు ఎంపిక చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 28 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో రెండు రాష్ట్రాలకు కలిపి ఆరుగురిని ఎంపిక చేశారన్నారు. రైల్వేకోడూరులో శ్రీవారి ఆలయం నిర్మాణం, కరోనా సమయంలో పేదలకు బియ్యం పంపిణీ, తన పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ప్రత్యేక గిరిజనులకు బట్టలు పంపిణీ, అన్నదానాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా తనను డాక్టరేట్‌కు ఎంపిక చేశారని తెలిపారు. 12 సంవత్సరాలుగా శ్రీవారి కల్యాణోత్సవాలను విజయవంతంగా పూర్తి చేశారని, సమాజ సేవ చేసిన వారికి సత్కారాలు అందించడం వంటి కార్యక్రమాలు చేసినందుకు తనకు ఈ గౌరవ దక్కిందని పేర్కొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

ప్రజాశక్తి-బి.కొత్తకోట

లయన్స్ క్లబ్ ఆఫ్ హార్సిలీహిల్స్ వారి సహకారంతో పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు శు క్రవారం స్కాలర్‌షిప్ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించడం ఒకటని చెప్పారు. గత కొద్ది సంవత్సరాలుగా ప్రతిభగల పేదవిద్యార్థులను గుర్తించి వారికి స్కాలర్‌షిప్ రూపంలో నగదును అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా నలుగురు పేద విద్యార్థులకు తేజ, ఆకాష్, కుమార్ ఈశ్వర్, లోకేష్ కుమార్ రాజులను గుర్తించి వారికి రూ.30 వేలు నగదును అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ జి.రామచంద్రా రెడ్డి, ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్, జోనల్ చైర్ పర్సన్ మోహన్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, యశ్వంత్, దేసు నందన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జనుపువారిపల్లిలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని జనుపువారిపల్లిలో వీధిలైట్లు వెలగక పోవడం, మురు గునీటి కాలువలు అపరిశుభ్రంగా ఉండడంతో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేప ట్టారు. కమిషనర్ జి.వి.పల్లవి వీధిలైట్లకు మరమ్మతులు చేయించి, మురుగునీటి కాలువ లను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో శ్రీరాములు, పవన్‌కుమార్, రమణప్ప, చందు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని 33/11 కెవి సబ్ స్టేషన్లలో మరమ్మతులు, విద్యుత్ లైన్ల, మెయింటెనెన్స్, ఇన్ విజిల్లర్లు మార్పు కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని ఎఇ కిషోర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గడికోట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, ఉప్పరపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, మట్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, వీరబల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారు లందరూ సహకరించాలని కోరారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు పూర్తయ్యేవరకు అంతరాయం ఉంటుం దన్నారు. తొందరగానే మరమ్మతులు పూర్తికానున్నట్లు ఎఇ తెలిపారు. **పీలేరు:** పీలేరు సబ్ స్టేషన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఎఇ ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ శనివారం సందర్భంగా పీలేరు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పట్టణంలోని తిరుపతి రోడ్డు, చిత్తూరు రోడ్డు, కడప రోడ్డు, చెన్నారెడ్డి కాలనీ, ఆర్‌టిసి నల్లగుట్ట, బివి రెడ్డి కాలనీ, మల్లెల గ్రౌండ్, పద్మావతినగర్‌కు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు తమకు సహకరించాలని కోరారు.

రైతులకు యూరియా పంపిణీ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి : మండలంలోని గోపిదిన్నెలో శుక్రవారం వ్యవసాయ శాఖాధికారులతో కలసి కూటమి నాయకులు రైతులకు యూరియాను పంపిణీ చేశారు. మండలంలోని కోటాల, ఏటిగడ్డపల్లె, ఎద్దులవారిపల్లె, గోపిదిన్నె రైతు సేవా కేంద్రాల్లో 40 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని ఎఒ రమణకుమార్ చెప్పారు. అవసరమైన రైతులందరికీ యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వమని, రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులను అందిస్తామని చెప్పారు. సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, వార్డుస భ్యులు జగదీశ్, అశోక్, రమణారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

సిసి రోడ్డు ఏర్పాటు చేయండి సారూ..!

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలం పరిధిలోని సుండుపల్లి గ్రామపంచాయతీ, ఎగువ మాలపల్లిలో సిమెంటు రోడ్లు వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. సిసి రోడ్డు లేకపోవడంతో వర్షం వచ్చిదంటే తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డంతా బురదమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు తరచుగా ప్రమాదానికి గురవుతున్నారన్నారు. చిన్నారులు, వృద్ధులను భయటకు పంపాలంటే భయాందో ఉందని ఆందోళ వ్యక్తం చేశారు. అనేకసార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయో జనం లేదని గ్రామానికి చెందిన సుబ్బయ్య, నాగయ్య, రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో దాదాపు 500 మంది జనాభా ఉన్నారని ప్రతి రాజకీయ నాయకుడు ఓట్ల సమయంలో మీ పల్లెకు సిసి రోడ్ల ఏర్పాటు చేస్తాం , డ్రెయినేజీ కాలువలు ఏర్పాటు చేస్తాంమని అనేక హామీలు ఇవ్వడమే తప్ప తర్వాత గ్రామంలో తొంగి చూసిన పాపాల పోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. రాత్రి వేళల్లో తిరగాలంటే జనం జంకుతున్నారని, విషపురుగులతో వృద్ధులు, పిల్లలు భయపడుతున్నారని పేర్కొన్నారు. మా పల్లె మారుమూల ప్రాంతంలో అటవీమార్గంలో ఉండటంతో ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంది ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి సిసిరోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు.


ఎగువమాలపల్లెలో అధ్వానంగా ఉన్న వీధిరోడ్డు

బొప్పాయిలో యాజమాన్య పద్ధతులతోనే తెగుళ్ల నివారణ

- కెవికె కో-ఆర్డినేటర్ మంజుల


బొప్పాయి పంటను పరిశీలిస్తున్న కెవికె కో-ఆర్డినేటర్ మంజుల

ప్రజాశక్తి-కలికిరి

ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర వహించే బొప్పాయి సాగు విస్తీర్ణం పెరుగుతోందని మండల కేంద్రం కలికిరిలోని కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బొప్పాయి సాగు విస్తీర్ణంతో పాటు వైరస్ తెగుళ్ళు కూడా విస్తరిస్తున్నవని, రైతులలో వైరస్ తెగుళ్ల పట్ల ఉన్న అవగాహనా లోపం వలన వాటి నివారణకు సరైన మార్గాలు ఎన్నుకోవటం లేదని బొప్పాయిలో వైరస్ తెగుళ్ల నివారణ సమగ్ర యాజమాన్య పద్ధతులతోనే సాధ్య పడుతుందని వారు తెలిపారు. బొప్పాయి పంట వేయాలను కున్న నాటి నుంచే వైరస్ తెగుళ్ల యాజమాన్యం పద్ధతులు చేపట్టాలని, బొప్పాయిలో ప్రదానంగా మూడు రకాల వైరస్ తెగుళ్ల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఆకుముడత, రింగ్ స్పాట్, మొజాయిక్ వైరస్ తెగుళ్ళు పంటను ఆశిస్తాయని, వైరస్ తెగుళ్ళు విత్తనం, నారు ద్వారా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, రైతులు నాణ్యమైన నారు తెచ్చుకొని, సరైన యాజమాన్య పద్దతులు పాటించినచో తెగుళ్ల నుంచి పంట ు కాపాడవచ్చునని సూచించారు. మొజాయిక్ వైరస్ తెగుళ్ళుదీనినే పల్లాకు తెగులు అని కూడా అంటారు. ఈ తెగుళ్ళు సోకిన మొక్కల లేత ఆకుల మధ్య ఆకుపచ్చ రంగు కోల్పోయి పసుపు రంగు ఏర్పడటం, ఆకుల సైజు, ఆకు పచ్చదనం తగ్గడం వల్ల పల్లాకు లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. పెరుగుదల లోపించి పొలంలో తెగులు ఆశించిన మొక్కలు గుంపులు గుంపులుగా కనిపిస్తాయి. పూత రాలిపోతుంది. కాయలు పెరుగుదల లేక దిగుబడి తగ్గిపోతుదన్నారు. లేత ఆకులు పరిమాణం తగ్గి, ఆకారం కోల్పోయి ఈనెల వెంట సన్నగా పక్షి ఈకల్లాగా మారుతాంయన్నారు. ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను వాడాలన్నారు. విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలని, నారు మొక్కలు ప్రధాన పొలంలో నాటేటప్పుడు వైరస్ తెగుళ్ల లక్షణాలు ఉన్న వాటిని నాటరాదని సూచించారు. అంతరపంటగా మిరప, టొమాటో, దోస, పుచ్చ, గుమ్మడి లాంటి పంటలను సాగుచేయకూడదన్నారు. తెగులు సోకిన మొక్కలను గమనించి వెంటనే తీసి నాశనం చేయాలి. సమతుల, సమగ్రమైన ఎరువులను సకాలంలో అందించాలని, సూక్ష్మ ధాతు మిశ్రమాన్ని 3, 4 నెలల వయస్సులో చెట్లపై ఒకసారి పిచికారి చేయాల. కలుపు మొక్కలు లేకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. సమగ్రమైన యాజమాన్య పద్దతులతో పంటను కాపాడుకొని అధిక దిగుబడిని పొందవచ్చని ఆమె తెలిపారు.

ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని, మంచి ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతుందని, ఆపద అంటే అందుకునే బాధ్యత ఉన్న పాలన రాష్ట్రంలో ఉందని రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలనతో పాటు ప్రజలకు భరోసా ఇవ్వటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. నేపాల్ అల్లర్లలో ఇరుక్కున్న తెలుగు వారి కోసం కూటమి ప్రభుత్వము చర్యలు ప్రతి రాష్ట్రానికి ఆదర్శమని, నేపాల్ బాధితులను ఆదుకోవాలని కనీసం జగన్ రెడ్డి డిమాండ్ అయినా చేశారా అని ప్రశ్నించారు. ఎంత సేపు ప్రతిపక్ష హోదా కోసం పోరాడడం తప్ప ప్రజల బాధలు ఆయనకు పట్టలేదన్నారు. తెలుగువారి భద్రత, భరోసా కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నియోజకవర్గంలో వారంలో రెండు రోజులు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో మార్కె ట్ యార్డ్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, టిడిపి మండ ల రూరల్ అధ్యక్షులు ఆర్.సతీష్ రాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసులు, రాంనగర్ నరసింహ పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి చేయూత

మండల పరిధిలోని తాళ్లపాక గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కొమ్మినేని ప్రసాద్ మృతి చెందడంతో శుక్రవారం వారి ఇంటి వద్దకు చేరుకుని కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి చమర్తి జగన్‌మోహన్‌రాజుకు రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. భవిష్యత్తులో వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, పార్టీ వారికి అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్‌రాజు పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

పారిశుధ్యం మెరుగుకు 'మ్యాజిక్ డ్రైన్'

- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డ్వామా ఎపిడి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి, గ్రామాలలో మురుగు నీటిని సమూలంగా నివారించడానికి పారిశుధ్యంలో కొత్త పుంతలతో మ్యాజిక్ డ్రైన్ ఏర్పాటుపై అధికారులు ప్రణా ళికలు చేస్తున్నారు. శుక్రవారం డ్వామా ఎపిడి శ్రీనివాసులు, ఎంపిడిఒ రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజుతో ఉపాధి హామీ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి సాధ్యసాధనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశధ్యాన్ని మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం మ్యాజిక్ డ్రైన్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. గ్రామాలలో మురుగునీటిని సమూలంగా నివారించడానికి, దోమలు ప్రభలకుండా ముందస్తు చర్యలు చేపట్టడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడు తుంద న్నారు. తక్కువ వ్యయంతో మ్యాజిక్ డ్రైన్ సోకేజ్ ఛానల్‌ను నిర్మించవ చ్చున్నారు. మ్యాజిక్ డ్రైన్ సోప్ పిట్ ఛానల్ నిర్మాణాన్ని మూడు దశలలో చేపట్టవచ్చున్నారు. మురుగునీటి కాలువ నిర్మా ణానికి ముందుగా మట్టిని తొలగించడం, ప్రతి 30 మీటర్లకి ఒక లోతైన ఇంకుడు గుంతను తవ్వడం, నీరు ఇంకడానికి ఇంకుడు గుంతపై బండను ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. పై మూడు దశలలో తక్కువ ఖర్చుతో నిర్మించడం జరుగు తుందని తెలిపారు. కాలువలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ఇంకిపోతుందన్నారు. నీరు నిల్వ ఉండకపోవడం వలన ఎటు వంటి దుర్వాసన వ్యాధుల సమస్య తలెత్తవన్నారు. క్రిమి కీటకాల సమస్యలు ఉండవన్నారు. ఈ డ్రైన్ విధానంలో నీరు భూమిలోకి ఇంకిపోవడం వలన భూగర్భ జలాలను సహజసిద్ధంగా పెంపొందించవచ్చున్నారు. మురుగునీటి సమస్యను తక్కువ ఖర్చుతో పరిష్క రించుకోవచ్చని తెలిపారు. మ్యాజిక్ డ్రైన్ ఏర్పాటుకు అవసరం ఉన్న ప్రజలు అధికా రులకు తెలియజేయాలని సూచించారు. ఉపాధి హామీ సిబ్బంది గ్రామాలలో మ్యాజిక్ డ్రైన్ ఆవశ్యకతపై నివేదికను సిద్ధం చేయా లన్నారు. కార్యక్రమంలో ఎపిఒ రమేష్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

17 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి - నందలూరు

మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు ఈ నెల 17, 18 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలలో 14 సంవత్సరాల లోపు బాలబాలికలు రెండు విభాగాలుగాను, 17 సంవత్సరాల లోపు బాలబాలికలు మరో రెండు విభాగాలుగాను ఈ పోటీలు నిర్వహించ నున్నారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లి జడ్‌పి హైస్కూల్‌లో రాయచోటి డిప్యూటీ డిఇఒ నాగయ్య, ఎంఇఒ అనంతకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, ఎస్‌జిఎఫ్ మండల కో-ఆర్డినేటర్ గౌరీలు సమావేశమై చర్చించి, నిర్ణయించారు. నాగిరెడ్డిపల్లి జడ్‌పి హైస్కూల్ ఆవరణంలో జరిగే ఈ పోటీలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల లోపల జరగ నున్నాయని తెలి పారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, షటిల్, చెస్, యోగాలలో ఈ పోటీలు నిర్వహి ాస్తున్నట్లు మండల కో -ఆర్డినేటర్ గౌరీ ప్రకటిం చారు. కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యా యులు సుస్మిత, సునీత, కలీముల్లా మగ్దూమి, జగన్ పాల్గొన్నారు.

చట్టాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-గాలివీడు

చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శారదమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఎగువగొట్టివీడు కస్పాలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో మహిళలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళా హక్కులు చట్టాపై అవగాహన పెంచుకొని చైతన్యవంతులుగా ఉండాలని సూచించారు. పరిసరాల శుభ్రత, కిశోర బాలికల భద్రత గురించి బాల్య వివా హాలు వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం శివమ్మ, ఆశ, రామానుజులమ్మ, అంగన్వాడీ కార్యకర్తనాగరత్నమ్మ, మహిళలు పాల్గొన్నారు.

24న దళిత రణభేరి

ప్రజాశక్తి-రాయచోటి : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 24న విజయవాడలో జరిగే దళిత రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు యుగంధర్ కోరారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఏకమై దళితులపై నిరంతరం దాడులు దళిత మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని అన్నారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు విజయవాడలో ఈనెల 24న విజయవాడలో ధర్నా చౌక్ దగ్గర దళిత రణభేరి కార్యక్రమం నిర్వహించుటకు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ ప్రజలందరూ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి పెదవీటి నరసిం హులు, రాయచోటి అసెంబ్లీ అధ్యక్షులు అబ్బవరం నాగేశ్వర్ పాల్గొన్నారు.

34 శాతం రిజర్వేషన్లు అమలు తర్వాతే..

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్ : బిసిలకు 34 శాతం రిజర్వేషన్ అమలు తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వ హించాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇడగొట్టు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బిసి సంక్షేమ సంఘం నేతలతో కలసి జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్ర కలిసి బిసిల ఐదు డిమాండ్లపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా పెత్తందారుల కబంధ హస్తాల నడుమ నలిగి పోతున్న బిసిలకు కూడా ఎస్‌సి, ఎస్‌టి తరహాలో ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలన్నారు. స్థాని క సంస్థల ఎన్నికలను జనవరిలో నిర్వహిస్తామని ఎన్నికల కమిషన్ ప్రకటించడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో కులగణనను సమ గ్రంగా పూర్తిచేయకుండా, స్థానిక ప్రాదేశిక నియోజకవర్గాల విభజనను పూర్తి చేయకుండా బిసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో బిసి సంక్షే మ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు హాబి బుల్లా, నియోజకవర్గ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, జిల్లా నేతలు నాగార్జున, తులసి నరసింహులు, బాలు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రెండో పట్టణ సిఐ రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డిగ్రీ, జూనియర్ కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ చేస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్‌ఐ రహీముల్లా, సిబ్బంది, మదనపల్లె సబ్-డివిజన్ శక్తి టీం సిబ్బందితో కలిసి కాలేజీల వద్ద ఆకస్మిక తనిఖీ చేశారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్న విద్యార్థులను, మోటార్ సైకిల్ లను స్పీడ్‌గా నడుపుతున్న విద్యార్థులను పట్టుకుని, పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. వారికి కౌన్సిలింగ్ చేసి, వారి తల్లి తండ్రులకు అప్పగిం చారు. ఇక మీదట ఈవ్ టీజింగ్ పాల్పడితే కఠినమైన చర్యలు తీసు కుంటా మని హెచ్చరించారు. ఎక్కడైనా కాలేజీల వద్ద ఈవ్ టీజింగ్ జరిగి నట్లు తెలిస్తే తమకుసమాచారం ఇవ్వాలని కళాశాల యాజమన్యానికి తెలిపారు.


షఫీనాయక్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి.షఫీనాయక్ శు క్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా షఫినాయక్ మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డు అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అందుకు తోటి డైరెక్టర్లు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం రైతు చైతన్య ప్రచార సేవ వేదిక రాష్ట్ర కన్వీనర్ చెంచర్ల ఆంజనేయులు, కొర్లకుంట కృష్ణయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కో-కన్వీనర్ చంద్రయ్య, జిల్లా కన్వీనర్ అబ్బాస్‌అలీఖాన్, లక్కీ శశిధర్, నల్లగొల్ల గంగాధర, జై చంద్రబాబు, వెంకటరమణ, రవీంద్రయాదవ్, శంకరప్ప మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు

రైల్వే అధికారుల దృష్టికి నందలూరు సమస్యలు

ప్రజాశక్తి-నందలూరు

దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయ్‌నాథ్‌కోట్లని, దక్షణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీధర్‌ను నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి కలిసి కన్యాకుమారి పూణే జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు 16381- 16382 నిలుపుదల కు సహకరించినందుకు మండల ప్రజల నుంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మండలంలో చాలా వరకు విద్యార్థులు ఉన్నత చదువుల కోసం, సీనియర్ సిటి జన్స్ మెరుగైన హాస్పిటల్ కోసం, రైల్వే రిటైర్డ్ ఉద్యోగస్తులు పలు కారణాలుగా తిరుపతి లేక హైదరాబాద్‌కు వెళ్లవలసి వస్తుందని అందు కొరకు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును (12797- 12798) నిలుపుదలకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. నందలూరు రైల్వే కేంద్రంలో ట్రైన్స్‌కు వాటరింగ్ పాయింట్, క్రూ బుకింగ్ లాబీ, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, హెల్త్ డిపార్ట్ మెంట్ లను అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయాలపై దక్షిణ మధ్య రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి కళాఉత్సవ్-25కు నందలూరు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - నందలూరు

జిల్లా స్థాయిలో గురువారం రాయచోటిలో జరిగిన కళా ఉత్సవ్ 2025 పోటీలలో మహాత్మ జ్యోతిభాపులే విద్యార్థిని హాసిని సోలో క్లాసికల్ నృత్య విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జిల్లా స్థాయిలో నృత్య విభాగంలో దక్షణ్యకి ద్వితీయ బహుమతి రాగా, పాటల పోటీలలో హర్షిత ద్వితీయ బహుమతి సాధించిందని తెలిపారు. విద్యార్థినులకు గొప్పగా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు భ్రమరాంభ, హాసినిని పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.

క్రైం కార్నర్


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

అత్తపై దాడి చేసిన నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-నందలూరు

మండల పరిధిలోని లేబాక గ్రామపంచాయతీ మరాటిపల్లి గ్రామంలో అత్త పై దాడి చేసి పారిపోయిన నిందితుడిని అరెస్టు చేసినట్లు రాజంపేట ఎఎస్‌పి మనోజ్‌కుమార్‌హెగ్డే పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ ంపేట రూరల్ సిఐ బివి.రమణ ఆద్వర్యంలో శుక్రవారం నందలూరు ఎస్‌ఐ మల్లికార్జున రెడ్డి, సిబ్బంది ఈనెల 7న సాయంత్రం మండలంలోని లేబాక మరాఠ పల్లి కి చెందిన సింధే పద్మావ తిబాయిని హత్య చేయాలనే ఉద్దేశంతో మచ్చుకత్తితో దాడిచేసి పారిపోయిన వాయకారి నరసిం హులు అనే వ్యక్తిని నందలూరు బస్ స్టాండ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి మచ్చుకత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతపురంకు చెందిన నరసిం హులుకు 13 సంవ త్సరాల క్రితం పద్మావతిబాయి కుతూరు మంజులబాయితో వివాహం అయిందని తెలిపారు. వారికి ఒక కొడుకు, కుతూరు ఉన్నారని అయితే నరసింహులు చెడు అలవాట్లకు భానిస అయ్యి భార్యను పిల్లలను పట్టించుకోకుండా వారిని హింసిస్తూ ఉండటం తో మంజులభాయి భర్తకు దూరంగా తన ఇద్దరి పిల్లలని తన అమ్మ పద్మావతి భాయి దగ్గర వుంచి బతుకుదెరువు నిమిత్తం కువైట్‌కు వెళ్లినట్లు తెలిపారు. భార్యాపిల్లలు దూరం కావడానికి అత్తే కారణమని పగ పెంచుకొని అతని జల్సాలకు డబ్బు ఇవ్వలేదనే కోపంతో పద్మావతిబాయిని హత్య చేయాలేనే పతకం వేసుకొని ఈనెల 7న సాయంత్రం మచ్చుకత్తి తో ఇంటి వద్ద వున్న పద్మావతిభాయిపై దాడిచేశారని తెలిపారు.ఈ ఘటనపై పద్మావతిబాయి కోడలు శ్యామల బాయి ఇచ్చిన ఫిర్యాదుపై నందలూరు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నరసింహులుని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం నందలూరు కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో చేనేత కార్మికుడు మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రోడ్డు ప్రమాదంలో చేనేత కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం రాత్రి మదనపల్లి మండలంలో జరిగింది. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె పట్టణం, ఎస్టేట్ లో నివాసం ఉండే గురుమూర్తి కుమారుడు వి.నాగార్జున (29) చేనేత కార్మికుడుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వాల్మీకిపురం మండలం, చింతపర్తిలో ఉన్న తన భార్య లావణ్య వద్దకు ద్విచక్రవాహనంలో వెళుతుండగా మార్గ మధ్యంలోని కాశీరావుపేట హైవేపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి సమీక్షించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తూ ఆటో బోల్తా

- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-రాయచోటి

సంబేపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా కుక్క అడ్డు రావడంతో ఆటో బోల్తా పడింది. వేగంగా వస్తున్న ఆటోను డ్రైవర్ కంట్రోల్ చేయలేక పోవడంతో ఆటో బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమా దంలో ఆటో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయా ణికులకు గాయాలైనట్లు తెలిపారు. గాయపడిన క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని కాలవపల్లి పంచాయతీ రెడ్డివారిపల్లెకు చెందిన వృద్ధురాలు వెంకటలక్ష్మి(90) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో వద్ద బాత్రూంలో ఉన్న కరెంట్ హీటర్‌కు పట్టుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. అప్పటికే రెండు చేతులు పూర్తిగా కాలిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమిం చడంతో డాక్టర్లు సలహా మేరకు తిరుపతి రూయ ఆసుపత్రికి తరలించారు.